**పత్రికా ప్రకటన**

**31.07.2026**

## మెట్రో ప్రయాణీకుల సౌకర్యవంతమైన ప్రయాణానికి మరిన్ని చర్యలు చేపట్టాలి

## హెచ్ఎంఆర్ఎల్ బోర్డు అఫ్ డైరెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఆదేశం

మెట్రో రైల్ ప్రయాణీకులు సురక్షితంగా సులభతరంగా, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఆదేశించారు. హెచ్ఎంఆర్ఎల్ బోర్డు అఫ్ డైరెక్టర్ల చైర్మన్ గా శ్రీ సంజయ్ జాజు తొలి సారిగా మెట్రో రైల్ నిర్వహణ, అభివృద్ధిపై సమీక్షించారు. బోర్డు అఫ్ డైరెక్టర్ల సమావేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఈ రోజు (శుక్రవారం) సచివాలయంలో జరిగింది.

మెట్రో, ఆర్టీసీ వంటి ప్రజా రవాణా వ్యవస్థలు అన్నిటిలోను ఒకే టికెట్ పై ప్రయాణించే విధానాన్ని అమలు చేసేలా తగు ప్రణాళిక ను రూపొందించాలని ఆయన సూచించారు. ఉమ్మడి యాప్ ని అభివృద్ధి చేసేలా టీజీఎస్ఆర్టీసీతో చర్చించాలని తెలిపారు. అలాగే మెట్రో ప్రయాణీకులకు రోజు వారీ, నెలవారీ పాస్ లను ప్రవేశపెట్టడానికి తగు మార్గాలను అన్వేషించాలని ఆయన ఆదేశించారు.

మెట్రో మొదటి దశ స్వాధీనం, రెండవ దశ అనుమతుల తాజా ప్రగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశంలో చర్చించారు. అదనపు బోగీలను వీలైనంత త్వరగా సమీకరించడానికి తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో బోర్డు అఫ్ డైరెక్టర్లు మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, రోడ్లు,రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, డీజీపీ (శాంతి భద్రతలు) శ్రీ మహేష్ భగవత్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి సిక్తా పట్నాయక్, హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ వర్క్స్, సీవరేజ్ బోర్డు ఎండీ శ్రీ కే.అశోక్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి.అజిత్ రెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.

<<>>

**Press Release**

**31.07.2026**

# Chief Secretary Mr. Sanjay Jaju Directs Enhanced Measures for Comfortable Metro Travel at HMRL Board Meeting

The State Chief Secretary Mr. Sanjay Jaju, has directed that appropriate measures be taken to ensure that Metro Rail passengers reach their destinations safely, easily, and comfortably.

For the first time, Mr. Sanjay Jaju, as Chairman of the HMRL Board of Directors, reviewed the development of Metro Rail. The Board of Directors meeting was held today (Friday) at the TG Secretariat under his chairmanship.

He suggested that a Common mobility ticketing system be implemented across all public transport services such as Metro and RTC, enabling passengers to travel on a single ticket. He instructed that discussions be held with TGSRTC to develop a common mobile application. He also directed officials to explore options for introducing daily, weekly and monthly passes for Metro passengers.

The meeting discussed the latest progress on Phase I take over and Land acquisition and utility shifting status for Phase II of the Metro project. He also reviewed about the status of approvals for Metro phase-2. The Chief Secretary instructed officials to take necessary steps to procure additional coaches at the earliest.

The meeting was attended by Board Directors including Special Chief Secretary of Metropolitan Area & Urban Development Mr. Jayesh Ranjan, Special Chief

Secretary TR&B Mr. Vikas Raj, DGP (Law & Order) Mr. Mahesh M. Bhagwat, Special Secretary, Finance Department Ms. Sikta Patnaik, Managing Director of Hyderabad Metropolitan Water Works & Sewerage Board Mr. K. Ashok Reddy, HMRL Managing Director Mr. Sarfaraz Ahmed, Additional Managing Director Mr. B. Ajith Reddy, and Joint Managing Director Mr. Shivendra Pratap.

<<>>



